విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

మాకిరెడ్డిలో కడదాకా కమ్యూనిస్ట్ భావజాలమే

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీఎస్ఎన్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: దివంగత కామ్రేడ్ మాకిరెడ్డి రామునాయుడు కడదాకా కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్ముకుని ఉన్నారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి అన్నారు. కామ్రేడ్ మాకిరెడ్డి రామునాయుడు సంస్మరణ సభ నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామంలో గల ఆయన స్వగృహంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జేవీఎస్ఎన్ మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతాలను, భావాలను అంది పుచ్చుకొని అనేక ప్రజా సమస్యలపై చివరి వరకు పోరాడిన వ్యక్తి మాకిరెడ్డి అని కొనియాడారు. 1960 నుంచి తుది శ్వాస విడిచే వరకు అనేక ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని తాడిత పీడిత ప్రజల పక్షాన నిలిచారన్నారు. అనేక రైతాంగ ఉద్యమాల్లో పాల్గొని రైతులకు బాసటగా నిలిచారన్నారు. ఆయన పోరాట పటిమను, ఆయన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కామ్రేడ్ మాకిరెడ్డి రామునాయుడు సేవలు మరువలేనివని అన్నారు. ముందుగా కామ్రేడ్ రామునాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సంస్మరణ సభలో విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, వైసీపీ నాయకులు చింతకాయల సన్యాసి పాత్రుడు, రుత్తల ఎర్రపాత్రుడు, కాంగ్రెస్ నాయకులు మీసాల సుబ్బన్న, మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు విమల, కొయ్యూరు జడ్పిటిసి వారా నూకరాజు, రైతు సంఘం నాయకులు, జగ్గారావు, గంగా భవాని, జిల్లా కార్యవర్గ సభ్యులు గురుబాబు, సుబ్బలక్ష్మి, ప్రజా సంఘ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాబుకు బానిసగా జీవిస్తున్న పవన్!

పవన్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడుకి బానిసగా బతుకుతున్నాడని ఆయన బానిసత్వాన్ని చూసి జాలేస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. విశాఖలో పవన్ కళ్యాణ్ నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైన, రాష్ట్ర ప్రభుత్వం పైన చేసిన వ్యాఖ్యలకు మంత్రి అమర్నాథ్ కౌంటర్ ఇచ్చారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ విశాఖ సభలో విద్వేష పూరిత ప్రసంగం చేశారని అన్నారు. 15 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న పవన్ కళ్యాణ్ ఆయన పార్టీకి ఒక విధానం, సిద్ధాంతం, స్థిరత్వం లేకుండా చేసుకున్నాడని మంత్రి అన్నారు. పవన్ కళ్యాణ్ విశాఖ సభలో మాట్లాడినప్పుడు ఈ ప్రాంతానికి ఏం మేలు చేస్తాడో చెప్పలేకపోయాడన్నారు. గంటా శ్రీనివాసరావు క్యాబినెట్ మంత్రిగా ఉన్నప్పుడు విశాఖలో పెద్ద ఎత్తున గంజాయి చలామణి అవుతోందని ప్రకటించినప్పుడు, అయ్యన్నపాత్రుడు విశాఖలో పెద్ద ఎత్తున భూ కుంభకోణం జరుగుతోందని చెప్పినప్పుడు పవన్ కళ్యాణ్ ఎందుకు నోరు మెదపలేకపోయారని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడినప్పుడల్లా ఈ రాష్ట్రం సంగతులు కేంద్రానికి చెప్తానని అంటూ ఉంటారని, మేము ఏం తప్పు చేశామని భయపడాలన్నారు.

నిత్యాన్నాదాన ప్రసాదానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి సంస్కృత పాఠశాల విద్యార్థులకు వ్యాస పీఠం వారు స్కూల్ యూనిఫాంలు, తూర్పు గోదావరి జిల్లా, రావులపాలెం కు చెందిన కె.సత్యనారాయణ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి నిత్యాన్నదాన ప్రసాదానికి రూ. 1,00,116/-లు విరాళంగా అందజేశారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి సూర్య భ్రమ రాంబ, పర్యవేక్షకులు సునిల్‌కు అందజేశారు. వీరికి స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి, వేద పండితులచే ఆశీర్వచనం చేయించి ప్రసాదాలను అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, నగదు, చెక్కు, డిడి రూపేణావిరాళం ఇచ్చినా సంబంధిత అధికారివద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చిన విరాళాలు స్వామివారికి చెందవు అని ఇన్‌చార్జ్ కార్యనిర్వాహణాధికారి వి.త్రినాథరావు తెలిపారు.

రేవిడి పీహెచ్‌సీలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

విశాలాంధ్ర - పద్మనాభం: మండలంలోని రేవిడి పీహెచ్‌సీలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు థియేటర్‌ను శుక్రవారం పునరుద్ధరించారు. ఈ సందర్భంగా హాజరైన ఎంపీపీ కె.రాంబాబు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఈ పీహెచ్సీలో ఎత్తివేయడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకోవడానికి ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని, అక్కడ 10,000 నుండి 20,000 వరకు వసూలు చేస్తున్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని, మండల సర్వసభ్య సమావేశంలో జిల్లా వైద్య అధికారులకు లేఖ ద్వారా విన్నవించామన్నారు. దీనికి స్పందించిన అధికారులు ప్రత్యేకంగా పీహెచ్‌సీలో ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్.సి వైద్యాధికారిణి స్వప్న పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడుకు సత్కారం

విశాలాంధ్ర - యస్.రాయవరం: రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడును వైసీపీ నాయకులు సత్కరించారు. శుక్రవారం మంత్రి ముత్యాల నాయుడు అమలాపురం నుండి విశాఖపట్నంకి వెళ్తున్న సమయంలో అడ్డు రోడ్డులోని ఆగారు. వైసిపి జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు ఆధ్వర్యంలో కలిసి పరిచయం చేసుకున్నారు. ఇదే సమయంలో మంత్రి కుమారుడికి వచ్చే నెల వివాహం కావడంతో రావాలని స్థానిక నాయకులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీపీ కోన లోవలక్ష్మి, వైసీపీ మండల కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు, వైసీపీ సీనియర్ నాయకులు మధువర్మ, పుట్టా సుధాకర్, వెదుర్ల బంగారి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కర్రీ సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడుగా దోమాడ

విశాలాంధ్ర - పాయకరావుపేట: కాకినాడ జిల్లా, అన్నవరం శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడుగా పాయకరావుపేటకు చెందిన వైసీపీ నాయకులు దోమాడ సుందరరావు నియమితులయ్యారు. ఈమేరకు ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్.కరికల్ వేలవెన్ నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. సుందరరావు రెండేళ్ల పాటు ఈపదవిలో కొనసాగుతారు. సుందరరావుకు అన్నవరం శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడుగా ఎన్నిక పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

డుంబ్రిగుడలో వైసీపీ సంబరాలు

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నూతన రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ కుంభ రవిబాబును గవర్నర్ కోట ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేస్తూ సిఫార్సు చేయడంపై దుంబ్రిగుడ కేంద్రంలోని శుక్రవారం వైసీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ బాణాసంచాతో సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, కంద్రుం గ్రామపంచాయతీ సర్పంచ్ కిముడు హరి, వైయస్సార్ సేవా ట్రస్ట్ చైర్మన్ కమ్మిడి నిర్మల, ఆ పార్టీ సీనియర్ నాయకులు తాంగుల రామదాసు, హెచ్ బి. రామా నాయుడు, టీ.గోపి, ఆర్.రమేష్‌బాబు, ఎస్.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

కింతలి వల్లాపురంలో నా భూమి నా దేశం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం కింతలి వల్లాపురం గ్రామంలో శుక్రవారం నా భూమి నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి అమరవీరుల పేరున శిలాఫలకం అవిష్కరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళపురెడ్డి రాంబాయి, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి ఎస్.అప్పారావు, ఎంపిటిసి వరహా లమ్మ, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో సాధన హైస్కూల్ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర - యలమంచిలి: మండలంలోని ఏటికొప్పాక గ్రామంలో ఉన్న సాధన ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ట్రిపుల్ ఐటీ ఎంపికలో సత్తా చాటుతున్నారు. సాధన ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో పదవ తరగతి చదివి అత్యధిక మార్కులు సాధించిన ఏటికొప్పాక గ్రామానికి చెందిన కాంద్రకోట మనీషా అనే విద్యార్థిని గత నెలలో ట్రిపుల్ ఐటీకి ఎంపికైన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరలా ఈ పాఠశాల నుంచి బయ్యవరం గ్రామానికి చెందిన యడ్ల పూర్ణచంద్రిక అనే మరో విద్యార్థిని కూడా ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్టు పాఠశాల ప్రధానాధికారి గోవిందరావు శుక్రవారం తెలిపారు. ఇదే పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్ణ చంద్రిక గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 600 మార్కులకు గాను 586 మార్కులు సాధించి చక్కని ప్రతిభ చాటింది. పాఠశాల నుంచి ట్రిపుల్ ఐటీకి ఎంపికైన రెండో విద్యార్థిని పూర్ణచంద్రికను పాఠశాల ప్రధానాధికారి అన్నం గోవిందరావు, ప్రధానోపాధ్యాయుడు అవ్వారి తాతారావు, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, పాఠశాల ఏవో రామకృష్ణ, గణిత ఉపాధ్యాయుడు చిన్న, విద్యార్థిని తల్లిదండ్రులు నానాజీ, అమ్మలు అభినందించారు.

వైసీపీది రైతు పక్షపాత ప్రభుత్వం

విశాలాంధ్ర - జి.మాడుగుల: తమది రైతు పక్షపాత ప్రభుత్వమని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం పాలమామిడి, వంజరిల్లో రైతు భరోసా కేంద్రాలు, సొలభంలో గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే దానికి కట్టుబడే జగన్ అన్నదాతల పక్షాన నిలుస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీని గెలిపించి మరలా జగన్‌నే ముఖ్యమంత్రిని చేయాలని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి.మాడుగుల జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల ఉజ్వల భవిష్యత్ కోసమే వైఎస్సార్ సున్నా వడ్డీ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: మహిళల ఆర్థిక ప్రగతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం మహిళల పాలిట వరమని, ఆ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని మంచి వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీ పథకంలో భాగంగా స్వయం సహాయ సంఘాల సభ్యులకు నాలుగవ విడత నిధులను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె.సుభద్ర తదితరులు హాజరయ్యారు. ఈ పథకం ద్వారా జిల్లాలోని 31,660 స్వయం సహాయక సంఘాల్లోని అక్కచెల్లమ్మలకు నాలుగవ విడత సాయంలో భాగంగా రూ.49.77 కోట్ల ప్రయోజనం చేకూరిందని తెలిపారు. ఈ కార్య క్రమంలో డీఆర్డీఏ పీడీ శోభారాణి, అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ పీడీ కె.వి.పాపునాయుడు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: అల్లూరి సీతారామ

రాజు జిల్లా పరిధిలోని 12,818 సంఘాల్లోని లక్షా 46 వేల 012 మందిసభ్యుల ఖాతాల్లో రూ.08.54 కోట్లు జమ చేస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే మూడు విడతలుగా అర్హత గల స్వయం సహాయక సంఘాలకు వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీని నేరుగా అక్క చెల్లెమ్మల తరపున బ్యాంకులకు జమ చేయటం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ. 19.26 కోట్లు చెల్లి ంచటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లి బాబు, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.మురళి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో 37,871 సంఘాలకు చెందిన 4,27,972 మందికి రూ. 54.79

కోట్లు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి డా.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నుండి విడుదల చేసిన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని అధికారులు ఎస్ హెచ్ జి మహిళలు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం నుండి ఆయన తిలకించారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హత గల 9.48 లక్షల స్వయం సహాయక సంఘాలలోని 1,05,13,365 మంది అక్కచెల్లెమ్మలు బ్యాంకులకు కట్టవలసిన రూ.1, 353 కోట్ల వడ్డీని జమ చేశారు. కలెక్టర్ ఎస్ హెచ్ జి మహిళలకు చెక్కును అందజేశారు. ఈ కార్య క్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ బి.వరాహ సత్యవతి, డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, మెప్మా పీడీ సరోజినీ పాల్గొన్నారు.

సభలో తీసుకున్న నిర్ణయాలపై కార్యాచరణ మొదలు పెట్టాలి

ఇన్‌చార్జి మంత్రి రాజన్న దొర

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లా సమీక్ష సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై అధికారులు చేపట్టిన కార్యాచరణ వివరాలను తెలియజేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అధికారులను ఆదేశించారు. శుక్రవారం చోడవరం నియోజకవర్గ అభివృద్ధిపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభలో తీసుకున్న నిర్ణయాలపై వెంటనే కార్యాచరణ మొదలు పెట్టి ఎప్ప టికప్పుడు నివేదికలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు ముఖ్యమని చెప్పారు. అదృష్టవశాత్తు అనకాపల్లి జిల్లాలో అంకిత భావంతో పని చేసే అధికారులు ఉన్నారని, సమన్వయంతో అనకా పల్లి జిల్లాను అభివృద్ధి క్రమంలో మొదటి స్థానంలోనికి తీసుకు వెళ్లాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆలోచనతో చేపట్టిన నియోజకవర్గ సమీక్ష డీడీఆర్సీ కన్నా మంచి ఫలితాలను ఇస్తున్నదన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ ప్రతివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో జిల్లాలోని సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ధర్మ శ్రీ ముఖ్యంగా రోడ్లను గూర్చి వివరిస్తూ చోడవరం నియోజకవర్గంలో కొన్నిచోట్ల రోడ్ల పరిస్థితి బాగాలేదని చెప్పారు. వెంకన్నపాలెంలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని, జగనన్న కాలనీల గృహాల నిర్మాణంలో కోర్టు కేసులను వీలైనంత వేగంగా పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ రాజ్, ముఖ్య ప్రణాళికాధికారి జి.రామారావు, డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఏ.హేమంత్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్, పంచా యతీరాజ్ ఈఈ వీర నాయుడు, గృహ నిర్మాణ శాఖ పిడి రమా మణి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డీపీఓ శిరీష రాణి పాల్గొన్నారు.

పథకాల అమలులో పారదర్శకత

డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

విశాలాంధ్ర - నక్కపల్లి: రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా మరలా వైసీపీ అనూహ్య విజయం సాధిస్తుందని, ఇందుకు సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే కారణమని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. శుక్రవారం అమలాపురం నుంచి మాడు గుల వెళుతూ నక్కపల్లి వైసీపీ కార్యాలయం వద్ద ఆగారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. సున్నా వడ్డీ ద్వారా గడచిన మూడేళ్లలో రూ3,615 కోట్లు, ఈ సంవత్సరం రూ 1,353.76 కోట్లు రుణాలను మొత్తం రూ.4,968 కోట్లను మహిళ కోసం కేటాయించిన ఘనత సీఎం జగన్కే దక్కుతుందన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, రైతు భరోసా, చేయూత ఇలా ఏ పథకమైనా సరే మధ్య వర్తుల్లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తూ పాలనలో పారదర్శకంగా తమ ప్రభుత్వం వుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్చార్జి అయినంపూడి మణిరాజు, వైసీపీ నాయకులు కొల్లాటి బుజ్జి, కొప్పిశెట్టి హరిబాబు, గంటా తిరుపతిరావు. తళ్లా భార్గవ్, ఎల్లేటి సత్యనారాయణ, అల్లాడ కొండ దుశ్శాలువతో డిప్యూటీ సీఎంను సత్కరించారు.

దర్జాగా గెడ్డ వాగు కబ్జా!

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండలం పెదముషిడివాడ రెవెన్యూలో గెడ్డ వాగులు యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయి. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టు కోవాలి అన్నట్లు అధికార పార్టీ నాయకులు వారి అనుచరులు ఖాళీగా కనిపించిన ప్రతి ప్రభుత్వ భూమినీ కబ్జా చేస్తున్నారు. మొన్న సర్వే నెంబర్ 379లోని భూస్మాన్ గెడ్డ వాగు కబ్జాకు గురవగా.. నేటి వరకూ రెవెన్యూ అధికారులు దానిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదు. అది అలా వుండగానే నేడు సర్వే నెంబర్ 388లోని గెడ్డ వాగు ఆక్రమణకు గురైంది. సబ్ స్టేషన్ పక్కనే లంకెలపాలెం-అనకపల్లి ప్రధాన రహదారికి ఆనుకుని ఓ స్థానిక వైసీపీ నాయకుడు గెడ్డను కప్పేసి చదును చేశాడు. ఆ నాయకుడు అధికారాన్ని అడ్డం పెట్టుకుని తన నివాసానికి ఎదురుగా ఉన్న వాగును మాయం చేసేందుకు తెర తీశాడు. ఈ రెవెన్యూలో ఇంత బహిరంగంగానే గెడ్డ వాగులు అన్యాక్రాంతం అవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఫిర్యాదులు ఉన్నప్పటికీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మొత్తంగా పెదముషిడివాడలో గెడ్డ వాగులకు రక్షణ లేకుండా పోతుంది. అక్రమా ర్కులు ఇచ్చే తాయిలాలకు కక్కుర్తి పడి అధికారులు కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూముల ఆక్రమణలను పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవు తున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధి కారులు స్పందించి కబ్జాదారులపై చర్యలు తీసుకొని గెడ్డ వాగులను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు రూ.2400 చెల్లిస్తాం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: కాంట్రాక్ట్ కార్మికులకు నిలిపివేసిన 2400 రూపాయలను తక్షణమే చెల్లించాలని కోరుతూ స్టీల్ ప్లాంట్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన భవనాన్ని శుక్రవారం ముట్టడించారు. ముందుగా కోకోవన్ డిపార్టుమెంట్ నుంచి ప్రధాన భవనం వరకు పాదయాత్ర చేస్తూ వచ్చి ముట్టడించారు. స్టీల్‌ప్లాంట్ యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ తక్షణమే 2400 రూపాయలను చెల్లించని ఎడల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఎట్టకేలకు పది రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. చర్చలో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ప్రతినిధులు, గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆది నారాయణ, సిఐటియు యూనియన్ గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్, మంత్రి రవి, నమ్మి రమణ, జి.శ్రీనివాస్, గణపతి రెడ్డి, నీరుకొండ రామచంద్ర రావు, పిట్టారెడ్డి, బొడ్డు పైడిరాజు, నందికి తాతారావు, యాజమాన్యం ప్రతినిధులు చీఫ్ జనరల్ మేనేజర్ గాంధీ, జి.ఎంలు సంజీవిరావు, బినై ప్రసాద్, డి.జీఎం. సుబేదీకర్ తదితరులు ఉన్నారు.

గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ కోరింది. శుక్రవారం పాడేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.ప్రభుదాస్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థులకు సరైన విద్య అందడంలేదన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో, గురుకుల విద్యాలయాల్లో, డిగ్రీ కళాశాలల్లో టీచర్, లెక్చరర్ల పోస్టులు ఖాళీలు ఉన్నా ఇప్పటి వరకు పోస్టులు విడుదల చేయలేదన్నారు. హాస్టల్లో మౌలిక సదుపాయాలు లేవన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. పాడేరు ఏపీఆర్ గురుకుల విద్యాలయాల్లో ప్రహరీ లేక విద్యార్థినీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలన్నింటిని గుర్తించి పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చిన్నారావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు కృష్ణ, నాగరాజు, చిన్నా పాల్గొన్నారు.

విద్యుత్‌పై ఇదేం బాదుడు

విశాలాంధ్ర - భీమిలి: ట్రూ ఆఫ్ చార్జీలు, ఎఫ్‌పీసీసీఏ పేరిట వినియోగదారుల నెత్తిన విద్యుత్ చార్జీలను మోపుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. అడ్డూ అదుపులేకుండా జగన్ రెడ్డి సర్కార్ రాష్ట్ర ప్రజలపై మోపుతున్న విద్యుత్ చార్జీల బాదుడుపై గంటా మాట్లాడారు. ఏ రాష్ట్రం చూపని కొత్త కొత్త చార్జీలను మోపుతున్నారని అన్నారు. 2014-19 మధ్యలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా వాడుకున్న కరెంటుకి ఇప్పుడు ట్రూ ఆఫ్ చార్జీలంటూ బాదడం సరికాదన్నారు. వాడిన యూనిట్లకు కరెంటు బిల్లు రూ.200లు ఉంటే రూ.300లు అదనంగా వివిధ రకాల చార్జీల పేరుతో బాదుడుకు జగన్ శ్రీకారం చుట్టారన్నారు.

నారు మొక్కల పెంపకంలో శిక్షణ

విశాలాంధ్ర - ఆనందపురం: వేములవలస రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం కొండెంపుడి వారిచే ప్రొట్రేలలో నారు మొక్కలు పెంపకంపై శిక్షణ ఇచ్చారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సత్తిబాబు మాట్లాడుతూ కూరగాయల నారు మామూలు రైతు వారి పద్ధతిలో కాకుండా ప్రోట్రేలలో పెంచినట్లైతే వేరు కుళ్ళు తెగులు రాకుండా నివారించవచ్చని, అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు తెలియజేశారు. కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రాజ్ కుమార్ మాట్లాడుతూ కూరగాయల పంటలలో వేప నూనె పిచికారి చేసుకున్నట్లయితే పురుగును నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్.కిషోర్ కుమార్, డాక్టర్ కె.శంకర్రావు, ఏపీఎంఐపీ పిడి ఎంఏ రహీం, భీమునిపట్నం వ్యవసాయ సహాయ సంచాలకులు బి.విజయ ప్రసాద్, ఆనందపురం మండల వ్యవసాయ అధికారిణి సిహెచ్ సంధ్య రత్నప్రభ, ఉద్యాన శాఖ అధికారిణి సోనీ, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్.కె.అహ్మద్ గౌస్, వేములవలస ఎంపీటీసీ కోరాడ సూర్య కుమారి, సచివాలయ కన్వీనర్లు కోరాడ అచ్యుత, సాధు రాంబాబు, కోన శీను పాల్గొన్నారు.

గుంటపల్లిలో గడప - గడపకు...

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలం లోని గుంటపల్లి గ్రామంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యలను పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కుళాయిలకు అక్రమంగా మోటార్లు పెడుతు న్నారని, దీని కారణంగా మిగిలిన వారికి తాగునీరు సరిగా అందడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, వైసీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, జగతా శ్రీను, పల్యాల లచ్చబాబు, ఇసరపు తాతా రావు, గూటూరు రామగోవిందు, బొడ్డా శ్రీదేవి, కేశనకుర్తి సత్తిబాబు, ఎంపీడీఓ సాంబశివరావు, పలు శాఖల ఏఈలు పాల్గొన్నారు.

గీత కార్మికులకు తక్షణమే ఎన్నికలు జరపాలి

విశాలాంధ్ర - కె.కోటపాడు: కల్లుగీత కార్మికుల సంఘాలకు ఎన్నికలు జరిపి ప్రభుత్వం గీత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర దేముడు డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం మండల కల్లుగీత కార్మిక సంఘం సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. గత ఏడాది 2022లో ఎన్నికలు జరగాల్సి ఉండగా ఇంతవరకు ఎన్నికలు జరపలేదని ఆయన ఆరోపించారు. మేనేజింగ్ కమిటీ పేరు మీద గీత కార్మికుల బయోడేటా సేకరించి ఎన్నికలు జరుపుకుంటా కాలయాపన చేస్తూ గీత కార్మికులకు పరిహారం, జీవనోపాధి లేకుండా నాలుగు సంవత్సరాలుగా కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వము ఎక్సైజ్ పాత పద్ధతిని కొనసాగించి గీత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. యాత కార్పొరేషన్ దగ్గర కార్యకర్తలు బ్రోకరైజ్ చేసి సొసైటీల తీర్మానం లేకుండా సొసైటీల ఆమోదం లేకపోయినా లోపాయికార తీర్మానాలు చేసి చెట్టు ఎక్కలేని వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడానికి లోపాయికార ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన కల్లుగీత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - తగరపువలస: జీవీఎంసీ 1వ వార్డు కొత్తపేట పిట్ట వారి వీధి వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద లైన్ ట్రిప్ అవడం వలన తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్ ఫిర్యాదు చేశారు. దీంతో చిట్టివలస సబ్ స్టేషన్ ఏఈ బొట్ట రవి స్పందించి ఇనుప స్తంభం స్థానంలో సిమ్మెంట్ స్తంభాన్ని వేయించారు. సింగిల్ ఫేస్‌లో ఉన్న ఎలక్ట్రికల్ లైన్‌ను నూతనంగా త్రీ ఫేస్ లైనుగా మార్పు చేశారు. ఫిర్యాదుకు స్పందించి త్వరితగతిన సమస్యకు పరిష్కారం చూపిన ఏఈని, ఎలక్ట్రికల్ లైన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణకి, ఇతర సిబ్బందికి పిట్ట సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

జాతీయత, సమైక్యత భావాల పెంపు కోసమే నా భూమి - నాదేశం

విశాలాంధ్ర - చింతపల్లి: ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకుంటూ నా భూమి నా దేశం కార్యక్రమం నిర్వహించు కోవడం సంతోషకరమైన విషయమని స్థానిక ఎంపీపీ కోరాబు అనుషాదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్యలు అన్నారు. నా భూమి నా దేశం, మట్టి ప్రమాణాలు- వీరులకు వందనాలు కార్యక్రమాన్ని మండల పరిషత్ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ శెట్టి కొండబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీవో ఆశాజ్యోతి, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలతో కలసి విచ్చేసిన వారు వారందరితో కలిసి మొక్కలు నాటారు. నా భూమి- నాదేశం, నేల తల్లికి నమస్కారం- వీరులకు వందనం కార్యక్రమంతో జాతీయత, సమైక్యత భావం పెంపొందుతుందని అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అజాదీ కా అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9 నుంచి 15 వరకు గ్రామ పంచాయితీలు, మండల ప్రధాన కార్యాలయాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం పిలు పునిచ్చిం దన్నారు. ఈ సందర్భంగా వారందరూ నా భూమి నా దేశం కోసం ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఈవోపీఆర్డీ శ్రీనివాస్, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: మాకవరపాలెం మండలం పాపయ్యపాలెం, బుచ్చన్నపాలెం, బూరుగుపాలెం పలు గ్రామంలో నా భూమి, నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి రుత్తల

సత్యనారాయణ శిలాఫలకం ఆవిష్కరించి మొక్కలు నాటారు. అనంతరం నారాయణరాజుపేట గ్రామ పంచాయతీలో నూతనంగా మంజూరైన ప్రహరీ గోడను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి రాజారావు, మండల పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెట్ల భద్రాచలం, సచివాలయం మండల కన్వీనర్ చిటికెల రమణ, భీమిరెడ్డి గోవిందరావు, స్థానిక సర్పంచ్‌లు, ఎంపిడిఒ అరుణశ్రీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పద్మనాభం: నా భూమి నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమం లో భాగంగా పద్మనాభం మండలం రేవిడి, వెంకటాపురం, బి ఆర్ తానవలస, బుద్ధివలస గ్రామ పంచాయతీల వద్ద సామూహిక కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిలా ఫలక ఆవిష్కరణ, మొక్కలు నాటుట, మాతృదేశ మట్టి సేకరణ మొదలగు

కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గౌరవ మండల అధ్యక్షులు కె.రాంబాబు, జడ్పిటిసి సభ్యులు గిరిబాబు, కోరాడ లక్ష్మణ్‌రావు, గౌరవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో నా భూమి నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. వేములవలస, బోని, వెల్లంకి, తరువాడ, గిడిజాల, పందలపాక, మామిడిలోవ, రామవరం, శొంఠ్యాం, పాలవలస, పేకేరు, శిర్లపాలెం, గండిగుండం, కణమాం పంచాయతీలలో నేలతల్లికి నమస్కారం చేసి, దేశ రక్షణలో పలు సేవలు అందించిన సైనికులను ఘనంగా సన్మానించారు. బోనిలో మాజీ సైనికులైన బోని సన్యాసినాయుడు, బుగత శ్రీనులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోని అప్పలకొండ, ఎంపిటిసి పంచాయతీ సెక్రెటరీ ఆర్.నారాయణ రావు, వార్డు మెంబర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. గిడిజాలలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ శినగం అప్పలరాజు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, కోరాడ ముసలి నాయుడు తదితరులు పాల్గొన్నారు. గండిగుండంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గన్ రెడ్డి శ్రీను, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. కనుమాంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఆబోతు అప్పలరాము, వైసిపి నాయకులు పినిశెట్టి సింహాచలం నాయుడు, గీతల దేవుడు తదితరులు పాల్గొన్నారు. తర్లువాడలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, గ్రామ కార్యదర్శి కరుణాకర్‌రావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆహార సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: మండలంలోని మజ్జిపుట్టులోని కుమ్మిడిశెట్టి వెంకటరావు అనే గిరిజనుడు అనారోగ్యం బారిన పడి ఇటీవల మృతి చెందడంతో తూటంగి గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డంగి కమల మృతుడి భార్య సత్యమ్మకు శుక్రవారం 50 కిలోల బియ్యంతో పాటు పప్పు నూనె వివిధ రకాల ఆహార సామాగ్రిలను పంపిణీ చేసి ఆమె ఉదారత భావాన్ని చాటుకున్నారు. పంచాయతీ పరిధిలోనీ గ్రామాల్లో అనారోగ్య భారీనా పడుతూ ఎవరు మృతి చెందినా కొంతమేర ఆర్థిక సహాయాన్ని అందించడానికి సర్పంచ్ కమల ముందుకు రావడం ఆనందదాయకమని ఆ గ్రామ గిరిజనులు తెలిపారు. కార్యక్రమంలో ఆ పంచాయతీ వార్డు సభ్యులు మజ్జి బాలన్న, జి సన్యాసి, మాజీ వార్డు సభ్యుడు టాంగుల సుబ్బారావు, గ్రామ పెద్దలు కర్రీ బాబు జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలపై శిక్షణ

విశాలాంధ్ర - భీమిలి: ఆనందపురం మండలంలో భీమిలి సబ్ డివిజన్‌కి సంబంధించి వీఏఏ, వీహెచ్‌ఏ, ఎంపీఈఓలకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా, పిఎం ఫసల్ బీమా యోజన స్కీమ్ కింద పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మనాభం ఏఎస్ఓ ఆచార్య వివిధ పంటలలో పంట కోత ప్రయోగాలు నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజ య్ ప్రసాద్, భీమిలి, పద్మనాభం, ఆనందపురం మండల వ్యవసాయ అధికారులు శశికళ, సింహాచలం, సి.హెచ్. సంధ్య రత్న ప్రభ, డీఎస్ఓ జగన్నాధం, మూడు మండలాల ఏఎస్ఓలు పాల్గొన్నారు.

బికాంలో సాయివాణికి ద్వితీయ స్థానం

విశాలాంధ్ర - పాయకరావుపేట: స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాలలో బికాం డిగ్రీ పూర్తి చేసిన పి.సాయివాణి ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో ద్వితీయ స్థానం కైవశం చేసుకుంది. ద్వితీయ స్థానం కైవశం చేసుకున్న సాయివాణిని విద్యాసంస్థల అధినేతలు సీహెచ్‌వికె నరసింహారావు, సీహెచ్ విజయ్‌ప్రకాష్, ప్రిన్సిపాల్ కె.వీర్రాజు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

గాదిరాయి మద్యం కేసులో మరొకరు అరెస్టు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండలంలోని గాదిరాయి గ్రామంలో గత నెలలో పోలీసులు భారీ మొత్తంలో స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం కేసుకు సంబంధించి మరో నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్సై దామోదర్‌నాయుడు తెలిపారు. గాదిరాయి గ్రామానికి చెందిన పడాల నాగేశ్వరరావు కొంతకాలంగా ఒడిశా నుంచి అక్రమంగా మద్యం తీసుకువచ్చి స్థానికంగా విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్సై దామోదర్‌నాయుడు, సిబ్బంది కలిసి గత నెల 17వ తేదీన గాదిరాయి గ్రామానికి వెళ్లి నాగేశ్వరరావు తండ్రికి చెందిన పశువుల పాకలో తనిఖీ చేశారు. 220 అట్టపెట్టెల్లో ఉన్న 10630 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి నాగేశ్వరరావు, మహాలక్ష్మీనాయుడు, శానాపతి సత్యం అప్పారావు, సుంకరి సింహాచలం నాయుడు, సాసుబిల్లి కోదండ, మొల్లి శ్రీనులను అరెస్టు చేశారు. ఈ కేసులో పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేశారు. తాజాగా విజయవాడకు అచ్యుతరావు అనే వ్యక్తికి అక్కడ పట్టుకొని అరెస్టు చేశారు. ఈ మేరకు మాడుగుల తీసుకువచ్చి కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించాలని న్యాయమూర్తి ఆదేశించారని ఎస్సై తెలిపారు.

సీఆర్టీల నియామకంపై పీఓ సమీక్ష

విశాలాంధ్ర - దేవీపట్నం/రంపచోడవరం: ఏజెన్సీలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గిరిజన ప్రైమరీ స్కూళ్లలో ఉపాధ్యాయులు, సీఆర్టీలు ఎంతమంది ఉన్నది జాబితా తయారు చేసి సమర్పించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారి చాంబర్లో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో వివిధ పాఠశాలలలో ఉపాధ్యాయులను, సీఆర్టీలను సర్దుబాటు చేయుటకు ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులను, సీఆర్టీలను సర్దుబాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్, అసిస్టెంట్ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సుజాత, రామ తులసి, హాసిని, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు

విశాలాంధ్ర - హుకుంపేట: పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు వైసిపి ప్రభుత్వం తప్పక గుర్తింపునిస్తుందని మాజీ జెడ్పిటిసి కొర్ర కాసులమ్మ తెలిపారు. కుంభ రవి బాబుకు గవర్నర్ కోటా క్రింద ఎమ్మెల్సీ పదవి ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపునిస్తుందని ఆమె పేర్కొ న్నారు. అరకు నియోజకవర్గంలో తిరుగు లేని నాయ కునిగా మంచి గుర్తింపు పొందిన కుంభ రవిబాబుకు ఎమ్మెల్సీ పదవి రావడంపై ఆమె ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో కొంతలి సర్పంచ్ రేగం రమేష్, భీమవరం వైస్ సర్పంచ్ నైని మత్యారాజు, జన్ని కొండలరావు, వంతాల వెంకటి, బి.సూరిబాబు, మర్రి ప్రసాద్ పాల్గొన్నారు.

బాలల హక్కులను ఉల్లంఘన లేకుండా చూడాలి

- జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: బాలల హక్కులను ఉల్లంఘన లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలల న్యాయ చట్టంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాలలను తీర్చిదిద్దే విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, బాలల హక్కులను ఉల్లంఘన లేకుండా చూడాలని కోరారు. వివిధ శాఖల పనితీరును సమీక్షించి తగిన సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎం.శరత్ బాబు, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ అధికారి, జువనైల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, డీసీపీ క్రైమ్, సి.డబ్ల్యు.సి సభ్యులు, జె.జె.బి సభ్యులు, పీడీ ఐసీడీఎస్, గర్ల్స్ హోమ్ పర్యవేక్షణాధికారి తదితర అధికారులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై కారు దగ్ధం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వెంకోజీపాలెం నుండి హనుమంతువాక వెళ్లే జాతీయ రహదారిపై పండ్ల దుకాణాల సమీపంలో ఒక కారు షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. దీంతో జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులతోపాటు అక్కడ ఉండే పండ్ల వ్యాపారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దట్టంగా పొగలు కమ్మేసి, పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే నీటి ట్యాంకర్ ద్వారా దగ్ధమైన కారులో మంటలను అదుపు చేశారు. కారులో షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగాయని అంటున్నారు.

ముగిసిన చంద్రబాబు ఉత్తరాంధ్ర పర్యటన

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ విమానాశ్రయంలో ఉత్తరాంధ్ర పర్యటన ముగించుకుని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తిరిగి ప్రయాణం అయ్యారు. వారిని మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు, వెలగపూడి రామకృష్ణ, పిల్లా శ్రీనివాసరావు, గణబాబు జిల్లా తెదేపా నేతలు, కార్యకర్తలు అభిమానులు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మండలంలో ఆగని శిశుమరణాలు

విశాలాంధ్ర - హుకుంపేట: మండల పరిధిలో గల బారామసి పంచాయతీ నీలంపుట్టు గ్రామంలో శుక్రవారం ఉదయం మూడు నెలల శిశువు మృత్యువాత పడ్డాడు. గ్రామానికి చెందిన శొనబ మహేష్ ప్రమీల దంపతులకు మూడు నెలల కిందట మగ బిడ్డ పుట్టాడు. అయితే గత నాలుగు రోజుల నుండి తీవ్ర విరోచనాలు కావడంతో పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. వ్యాధి తగ్గుముఖం కావడంతో తన సొంత గ్రామం అయినా నీలం పుట్టు కు తీసుకువచ్చారు. అయితే గురువారం అర్ధరాత్రి నుండి వ్యాధి తీవ్ర రూపం కావడంతో 108 వాహనానికి సమాచారం అందించారు. వారు ఎంతకీ రాకపోవడంతో ప్రైవేట్ వాహనం ద్వారా మరల పాడేరు ఆసుపత్రికి తరలించిన కొద్దిసేపటికి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ దంపతులకు ఇది రెండవ కాన్పుగా మొదటి కాన్పులో ఇద్దరు కవలలకు జన్మనివ్వగా వారు కూడా మృత్యువాత పడ్డారు. అయితే ఈ శిశువైనా ఉంటారేమోనని గంపెడు ఆశతో ఉన్న మాకు ఆ దేవుడు చివరకు పుట్టెడు దుఃఖం మిగిల్చాడని బోరున విలపించారు.

మట్టి తవ్వకాలు చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని కేశవరం గ్రామ సమీపంలోని చెరువులో మట్టి అక్రమంగా తవ్వకాలు చేసి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు సీఐ పి.అప్పలరాజు తెలిపారు. చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్లను అపరాద రుసుం నిమిత్తం మైనింగ్ శాఖకు తరలించనున్నట్లు తెలిపారు.

రూ.1.92 కోట్లతో కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వార్డులో మౌలిక వసతుల కల్పనకు జగనన్న ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 2వ జోన్ 11వ వార్డు పరిధిలోని ఆరిలోవ దుర్గమ్మ గుడి వద్ద కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆరిలోవ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా సుమారు 1000 మంది కెపాసిటీ కలిగిన మూడంతస్తుల కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.192 లక్షలతో శంకుస్థాపన చేస్తామన్నారు. ఇప్పటికే ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించడం జరిగిందని, ఇంకా ఎంతో అభివృద్ధి చెందవలసి ఉందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో వైసీపీ నాయకులు శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడికి త్వరలో విద్యుత్ సబ్ స్టేషన్

విశాలాంధ్ర - గాజువాక: అగనంపూడి పునరావాస కాలనీలో త్వరలో విద్యుత్తు సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని ఏపీ ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎల్.మహేంద్రనాథ్ స్పష్టం చేశారు. మహేంద్రనాథ్‌ని ఆయన కార్యాలయంలో ఏడీసీ ఛైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ శుక్రవారం కలిసి అగనంపూడి పునరావాసకాలనీలో సుమారు 20 గ్రామాల్లో 35 వేల మంది జీవనం సాగిస్తున్నారన్నారు. ఇక్కడ బ్యాంకులు, స్కూళ్లు, నెట్ షాపులు, బిజినెస్ షాపులు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఉన్నాయన్నారు. ఈ క్రమంలో ఈ ప్రాంతం విద్యుత్తు అంతరాయంతో ప్రజలు చాలా ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు. లో వోల్టేజ్ వల్ల టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలు పాడైపోతున్నాయని సదరు విషయం మంత్రి గుడివాడ అమర్నాథ్‌కి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి మొరపెట్టడం జరిగిందన్నారు. ఎల్.మహేంద్రనాథ్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే మా ధ్యేయమని ఏపీ రాష్ట్రంలో తూర్పు ప్రాంతీయ విద్యుత్తు పంపిణీ కేంద్రం నుండి ఎక్కువ వినియోగం జరుగుతుందని, అయినప్పటికీ ఈ సంవత్సరం ఎండాకాలంలో బాగా సర్వీస్ ఇవ్వడం జరిగిందని ఆగనంపూడి ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందిన నేపథ్యంలో గతంలో కాలేజీ వద్ద ఉన్న ఇండోర్ విద్యుత్తు సబ్ స్టేషన్ 5 ఎం వి ఏ నుండి 10 ఎం వి ఏ సామర్థ్యం పెంచడం జరిగిందన్నారు. అగనంపూడి పునరావాస కాలనీ ప్రజలు ఆకాంక్ష తీరడానికి త్వరలో విద్యుత్తు సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అగనం పూడి ఉక్కు నిర్వాసితుల నాయకులు మోటూరు వెం కట రమణ, విందుల నారాయణరావు, గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ ఉత్తరాంధ్ర రీజనల్ చైర్మన్ ఎలుగుబంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

మలేరియా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - దేవరాపల్లి: ఏజెన్సీ ప్రాంతానికి అనుకున్న గిరిజన గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ కేసులు ఎక్కువ అవుతున్నాయని ప్రత్యేక మలేరియా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చెయ్యాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ గ్రామాల్లో పారిశుధ్యం లోపంతో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టడంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీలను పూర్తిగా విస్మరించడం వల్ల నిధుల కొరతతో పాటు పారిశుధ్య సమస్య ఏర్పడిందన్నారు. లక్షల సంఖ్యలో రక్త నమూనాలను సేకరించి మలే రియా విభాగం కేవలం పదుల సంఖ్యలో మాత్రమే మలేరియాతో బాధపడుతున్నట్లు కాకి లెక్కలు చెప్తున్నారని, అదే విధంగా డెంగ్యూ వ్యాధికి నిర్ధారణ పరీక్షలు జరపగా కొంతమందికి మాత్రమే పాజిటివ్ రిపోర్ట్ వచ్చాయని గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మలేరియా, డెంగీ కేసులు పెరిగాయిని అధికారులు చెబుతున్నారు. కాని ఇది ప్రభుత్వ ఆసు పత్రి లెక్కలు మాత్రమేనని నిజానికి వేల సంఖ్యలో ప్రవేటు ఆసుపత్రిలో మలేరియా, డెంగ్యూ కేసులు నిర్ధారణ చేస్తు వైద్యం అందిస్తున్నారని దీన్ని ప్రభుత్వ వైద్య అధికారులు ఒప్పుకోలేదు అన్నారు. దీనిపై ప్రభుత్వ ఉన్నతాధికారులు వెంటనే విస్తృతంగా పరీక్షలు చేసి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

విశాఖలో పవన్ పర్యటన షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖలో టూర్ షెడ్యూల్‌పై ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ విశాఖ నేతలతో శుక్రవారం నొవాటెల్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈనెల 18వ తేదీ వరకు పవన్ కళ్యాణ్ పర్యటన షెడ్యూల్ వెల్లడించారు. 12వ తేదీ(శనివారం) ఉదయం 11 గంటలకు పెందుర్తి నియోజకవర్గానికి వెళ్తారని, వాలంటీర్ చేతిలో హత్యకు గురైన వృద్ధురాలు వరలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని, అదే రోజు సాయంత్రం 4 గంటలకు విశాఖ నగరంలో సి.ఎన్.బి.సి. ల్యాండ్స్ ప్రాంతాన్ని సందర్శిస్తారని, 13వ తేదీ (ఆదివారం) వారాహి విజయ యాత్రలో భాగంగా గాజువాక నియోజకవర్గంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని, 14వ తేదీ (సోమవారం) ఉదయం 11 గంటలకు అనకాపల్లి నియోజకవర్గ పరిధిలోని విస్సన్నపేటకు వెళ్తారని, అక్కడ ఆక్రమణకు గురైన భూములను సందర్శిస్తారని, 15వ తేదీ (మంగళవారం) మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని, 16వ తేదీ(బుధవారం) విశాఖ నగరం భీమిలి నియోజకవర్గంలో ధ్వంసానికి గురవుతున్న ఎర్రమట్టి దిబ్బలను సందర్శిస్తారని, 17వ తేదీ (గురువారం) విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్రమంలో పాల్గొంటారని, 18వ తేదీ (శుక్రవారం) జరిగే కార్యక్రమాల వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలియజేశారు.

అంతర్ రాష్ట్ర రహదారి దుస్థితిపై ఎమ్మెల్యే, ఎంపీకు పట్టదా?

సెల్ఫీ ఛాలెంజ్‌లో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర - సీలేరు: అల్లూరి జిల్లాలో అధ్వాన్నంగా ఉన్న ఆర్వీనగర్ నుంచి పాలగెడ్డ అంతరాష్ట్ర రహదారి ఎమ్మెల్యే, ఎంపీకు కనబడటం లేదా? అంటూ పాడేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి సెల్ఫీ చాలెంజ్ విసిరారు. గూడెం కొత్తవీధి మండలం సప్పర్ల రెయిన్ గేజ్ నుంచి ఆర్వీనగర్ వరకూ అధ్వాన్నంగా ఉన్న రహదారిని పరిశీలించిన ఆమె ఎమ్మెల్యే, ఎంపీకు ఇదేనా మీ అభివృద్ధి అంటూ సెల్ఫీ చాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాలను కలుపుతూ ఉన్న ఈ రహదారి దారుణంగా ఉందంటే పాలకులకు సిగ్గనిపించడం లేదా? అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేస్తున్నా అభివృద్ధి ఇదేనా అంటూ ఆమె ప్రశ్నించారు. టీడీపీ 2014-19 హయాంలో ట్రైబల్ సబ్ ప్లాన్ కింద రూ.84 కోట్లు అంచనా వ్యయంతో ఈ రహదారి అభివృద్ధి చేయడానికి టెండర్లు నిర్వహించి, మూడు కంపెనీలకు ఈ పనులు అప్పగించామని, అయితే తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో ఈ రహదారి నిర్మాణానికి తూట్లు పొడచారని ఆరోపించారు. కలెక్టర్ ఇదే రహదారి గుండా ప్రయాణం చేస్తూ రహదారి దుస్థితి చూస్తున్నారు కాబట్టి ఈ రహదారి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంటా నళిని, మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు కామయ్యపేట రోడ్డుకు మోక్షం

విశాలాంధ్ర - హుకుంపేట: కామయ్యపేట రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించిందని, తీగలవలస, మట్టుజోరు, తడిగిరి పంచాయతీ ప్రజలతో పాటు ఒడిశా సరిహద్దు ప్రజలకు రహదారి కష్టాలు తీరనుందని, ఏళ్ళ నాటి కల నేడు నెరవేరబోతుందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. శుక్రవారం మండలంలోని తడిగిరి జంక్షన్ వద్ద దిగుడుపుట్టు వంతెన నుంచి కామయ్య పేట వరకు పంచాయతీరాజ్ నిధులతో రూ.2.15 కోట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు స్థానిక నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని అన్నారు. గతంలో ఎప్పుడు లేనట్టుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మండలంలోని ప్రాముఖ్యమైన రోడ్డు ఈ కామయ్యపేట రోడ్డు అని అన్నారు. ఇప్పటి వరకు 22 రోడ్లునిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అనంతరం నక్కలపుట్టు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ నాయకులు పోయ రాజారావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూడా రాజుబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఎం.విశ్వేశ్వరరావు, సర్పంచ్లు సీదరి సాంబ, పెనుమల రంజిత్ కుమార్, కాకరి బోంజుబాబు, సాంగి శివ, బేసు, ఎంపీటీసీలు కొర్ర నాగరాజు, వరదాని భీమలింగేశ్వరరావు, నాయకులు ముసిరి మత్య లింగం, రమేష్, మహేష్, లక్ష్మయ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో ట్రయంఫ్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: నగరంలోని అధికృత డీలర్ వద్ద ట్రయంఫ్ స్పీడ్ 400ను ట్రయంఫ్ డెలివరీ చేసినట్టు ఆ షోరూం స్థానిక ప్రతినిధి చెప్పారు. జూన్ 27న లండన్‌లో విడుదల చేసిన ట్రయంఫ్ స్పీడ్ 400 స్క్రాంబ్లర్ 400 ఎక్స్ వినియోగదారుల నుండి అపూర్వమైన స్పందనను పొందాయన్నారు. గత వారం పూణే, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ చెన్నైలలో విజయవంతంగా విడుదల చేసిన తర్వాత, వైజాగ్‌లో మొదటి బ్యాచ్ వాహనాల డెలివరీ చేయటానికి నిర్వహించిన కార్యక్రమంలో ట్రయంఫ్ స్పీడ్ 400కి అద్భుతమైన స్పందన లభించిందన్నారు.

టీటీడీ చైర్మన్‌గా మరో రెడ్డి

బీసీలను అవమానించిన జగన్ రెడ్డి
టీడీపీ జిల్లా అధ్యక్షుడు నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో టీటీడీ చైర్మన్‌గా కాగితం వెంకట్రావు గౌడ, కృష్ణమూర్తి బలిజ, పుట్ట సుధాకర్ యాదవ్‌ను నియమించి వెనుకబడిన జాతులకు సముచిత గౌరవం ఇచ్చిన ఘనత నాడు చంద్రబాబు నాయుడికి దక్కిందని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో వచ్చి రాగానే సొంత చిన్నాన్న వైవి సుబ్బారెడ్డిని రెండుసార్లు చైర్మన్ సీట్లో కూర్చోబెట్టారని, సొంత వర్గానికి చెందిన భూమన కరుణాకర్ రెడ్డిని చైర్మన్‌గా చేశారని, గతంలోనూ జగన్ రెడ్డి తండ్రి అయిన రాజశేఖర్ రెడ్డి సుబ్బిరామిరెడ్డిని, ఆదే భూమన కరుణాకర్ రెడ్డిని చైర్మన్‌గా నియమించారని, ప్రస్తుత చైర్మన్ కరుణాకర్ రెడ్డి సొంత కుమార్తె వివాహం క్రైస్తవ సాంప్రదాయంగా జరిగిందని హిందూ దేవాలయాల్లో క్రైస్తవులకే స్థానం కల్పించడం ఎంతవరకు ఆమోద యోగ్యమని నాగ జగదీష్ జగన్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రతిసారి ఊకదంపుడు ఉపన్యాసాల్లో జగన్ రెడ్డి పెత్తందారులంటూ ఎవరి వారిని ప్రశ్నిస్తారు కానీ నిజమైన పెత్తందారులు వ్యవస్థను జగన్ రెడ్డి ప్రభుత్వంలోనే చూస్తున్నామని అన్నారు. పేరుకి బీసీలకు అండగా ఉంటాను అంటారు కానీ పదవులన్నీ కూడా రెడ్లకే కట్టబెడుతున్న వైనాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వంలోనే చూస్తున్నామన్నారు. జగన్ రెడ్డి నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ కల్పిస్తామని గొప్పగా చెప్పుకుంటున్న సలహాదారుల్లో ఈ రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలని జగదీష్ ప్రశ్నించారు. నేడు భర్తీ చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా బీసీని ఎందుకు నియమించలేదు? జగన్ రెడ్డి చెప్పాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. ఇదేనా సామాజిక న్యాయం ? ఇదేనా బీసీలకు అందుగా నిలబడడం? కుల కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు, తప్ప టీటీడీలు అంటే రాష్ట్రస్థాయి పదవులు అందని ద్రాక్ష అయినా బీసీలకు ఇంత చిన్నచూపు చూస్తున్నారు అని బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు ప్రశ్నించారు. బీసీలు అంటే కేవలం ఓట్లేసే మనుషులుగానే చూస్తున్నారు తప్ప నీ అంతరాత్మ రెడ్డి సామాజ వర్గానికి పెద్దపీట వేయడమేనని అన్నారు. ఏపీఐఐసీ చైర్మన్‌గా కృష్ణ యాదవ్, తుడ చైర్మన్ గా నరసింహ యాదవ్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ గా వర్ల రామయ్య, ఇలా కీలక సంస్థలకు బడుగు బలహీన వర్గాల వారిని చైర్మన్లుగా మా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నియమించామని అన్నారు. జగన్ రెడ్డి ఈరోజు బీసీలకు చేసిన అవమానాన్ని అనగదొక్కే ప్రయత్నానికి బీసీల సత్తా ఏమిటో చూపించి తీరుతామని సమావేశం నిర్ణయించింది. ఇటీవల బీసీ సామాజిక వర్గానికి చెందిన జంగా కృష్ణమూర్తికి వైసిపి అయినా ఎమ్మెల్సీని ఆశ చూపించి ఆశలు చిగురించి చివరి క్షణంలో తన రక్తంలో ఉన్న రెడ్లకే పట్టం కట్టాడని ఇదంతా జగన్మోహన్ రెడ్డి మాయలో భాగమే అన్నారు.

వాడివేడిగా సాధారణ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలో శుక్రవారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. వైద్య శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. చింతపల్లి, జికే వీధి మండలాలకు వైద్య పరంగా పెద్దదిక్కైన చింతపల్లి ఏరియా ఆసుపత్రి సిబ్బంది పనితీరుపై ఎంపీపీ అనూష దేవి, జడ్పీటీసీ బాలయ్య లు అసహనం వ్యక్తం చేశారు. గర్భిణీలు, బాలింతల విషయంలో వైద్యులు అజాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు చిందాడ జయలక్ష్మి ఆరోపించారు. త్రాగునీటి ఎద్దడి ఉందని, కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనేక వీధుల్లో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నప్పటికీ వాటిని తొలగించడంలో విద్యుత్ శాఖ అధికారులు జాప్యం చేస్తున్నారని, పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో అనేక పంచాయతీలలో రహదారుల సమస్య ఎక్కువగా ఉందని సభ దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక ఎస్సై అరుణ్ కిరణ్ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాలో గిరిజన నిక్కుకోకుండా యువత చైతన్యవంతులు కావాలని, ఆ దిశగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ సమావేశంలో తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల ఉన్నతాధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లచ్చాపాత్రుడు, వైస్ ఎంపీపీలు గోపీనాయక శారద, సాగిన వెంగళరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు డి పుష్పలత, ఈఓపిఆర్డి శ్రీనివాస్, ఏపీడబ్ల్యుఓ జయ నాగలక్ష్మి, వివిధ పంచాయతీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈలను డిజిటలైజ్ చేసిన అమెజాన్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అమెజాన్ ఇండియా దాదాపు 62 లక్షల (6.2 మిలియన్లు) మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ను మొత్తం మీద డిజిటలైజ్ చేయడం జరిగిందని , దాదాపు బిలియన్ల ఎగుమతులను చేయటం ప్రారంభించిందని ఇప్పటి వరకు భారత దేశంలో 13 లక్షల (1.3 మిలియన్) ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగాలను సృష్టించిందని కంపెనీ వెల్లడించింది . అమెజాన్ 1 కోటి (10 మిలియన్) ఎం ఎస్ ఎం ఈ లను డిజిటలైజ్ చేస్తామని, మొత్తం మీద 20 బిలియన్ల ఎగుమతులను చేయటం తో పాటుగా 2025 నాటికి భారతదేశంలో 20 లక్షల (2 మిలియన్) ఉద్యోగాలను సృష్టిస్తామని ప్రతిజ్ఞ చేసింది. ఈ హామీలను నెరవేర్చడానికి కంపెనీ సరైన దిశలోనే ఉంది. దాదాపు రెండు సంవత్స రాల క్రితం, డిజిటల్ ఇండియా అవకాశాలను అన్‌లాక్ చేయడం ద్వారా ముందుకు చూసే టెక్నాలజీ లీడ్ స్టార్టప్‌లలో పెట్టుబడి పెట్టడానికి అమెజాన్ సంభవ్ వెంచర్ ఫండ్‌ను ప్రకటించింది. ఈ వెంచర్ ఫండ్ భారతదేశంలో కనిపెట్ట డానికి, నిర్మించడానికి, తయారు చేయడానికి వ్యవస్థాపకులను అనుమతించడంపై దృష్టి పెట్టింది.

ఫలితమివ్వని ఇంటింటికి కొళాయి

విశాలాంధ్ర - రోలుగుంట/గొలుగొండ: ఇంటింటికో కొళాయి అని గొప్పగా చెప్పు కొని అట్టహాసంగా ప్రారంభించినా, ఫలితం లేకుండా పోయిందని రోలుగుంట కోటవీధికి చెందిన మహిళలు ఆందోళన చెందుతున్నారు. దీనిపై మహిళా సంఘం నాయకురాలు గూనూరు వరలక్ష్మి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలు మంచి నీళ్లకు ఎక్కడికో వెళ్ళవలసి వస్తుందని, చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొన్ని తాగునీటి కుళాయిలు అయితే అస్సలు పనిచేయక మంచి పదటం లేదని తెలిపారు. గతంలో ఒకే చోట పది మంది పట్టుకున్నా ఇలాంటి ఇబ్బంది లేదు, కానీ ఇప్పుడు తాగేందుకు మంచి నీళ్లు కూడా లేని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఇంటింటి కొళాయి పేరుతో వీధుల్లో ఉన్న బోర్లన్నీ తప్పెయ్యటం వలన కనీసం నడవడానికి కూడా దారి లేకుండా పోయిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఇంటి పన్ను, నీటి పన్ను పనులు చేస్తున్న పంచాయతీ కనీసం ప్రజలకు మంచినీళ్లు కూడా అందివ్వని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికయినా అధికారులు, పాలకులు స్పందించి వెంటనే మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలి
ఎండీఎం జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - నక్కపల్లి: నక్కపల్లి మండలంలో పలు పాఠశాలలను ఎండీఎం జిల్లా కో ఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కాగిత ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనానికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో స్టోరేజ్ పాయింట్ పరిశీలించారు. అనంతరం చినదొడ్డిగల్లు పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈయన వెంట స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.సరిత ఉన్నారు.

రాచపల్లిలో నా భూమి నా దేశం కార్యక్రమం

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం రాచపల్లి గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం నా భూమి నా దేశం అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జడ్పీటీసీ దంపతులు చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ వారి గుర్తుగా మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు జెండా ఎగురవేసి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు రుత్తల వాసు, వైస్ ఎంపిపి రాజారావు, సచివాలయ కన్వీనర్ బిటికెల రమణ, జిల్లా యూత్ కార్యదర్శి కన్నూరు నాయుడు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ కార్డ్ నుంచి యూపీఐపై రూపే క్రెడిట్ కార్డ్స్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశపు అతిపెద్ద ప్యూర్-ప్లే క్రెడిట్ కార్డ్ జారీచేసే వారు, ఎస్‌బిఐ కార్డ్ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) యూపిఐ తో రూపే వేదికపై ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్స్‌ను అనుసంధానించడాన్ని ప్రకటించాయి. ఎస్‌బిఐ కార్డ్ వినియోగదారులు రూపేపై జారీచేయబడిన తమ క్రెడిట్ కార్డుల ద్వారా యూపిఐ లావాదేవీలు చేయగలుగుతారు. ఈ ప్రయోజనాన్ని మూడవ పార్టీ యూపిఐ యాప్స్‌తో క్రెడిట్ కార్డ్స్‌ను రిజిస్టర్ చేయడం ద్వారా అందుకోవచ్చు. ఇది యూపిఐ వర్తకుల వద్ద రూపే ప్లాట్‌ఫార్మ్‌పై ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్స్‌ను ఉపయోగించే వినియోగదారులకు మార్గాలను పెంచుతుంది. తద్వారా మెరుగైన, సౌకర్యవంతమైన, అపరిమితమైన చెల్లింపు అనుభవాన్ని అందిస్తుంది. ఎస్‌బిఐ కార్డ్ డైరెక్టర్ రామ మోహన్‌రావ్ అమర మాట్లాడుతూ ఎస్‌బిఐ కార్డ్ వినియోగదారులు తమ ఎస్‌బిఐ కార్డ్-జారీచేయబడిన రూపే క్రెడిట్ కార్డ్స్‌ను యూపిఐ ప్లాట్‌ఫార్మ్‌కి ఉపయోగించగలుగుతారని చెప్పారు.

మహిళలు చంద్రబాబు నాయుడు పాలన కోరుకుంటున్నారు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: మహిళలు చంద్రబాబు పాలన కోరుకుంటున్నారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాల మేరకు పట్టణంలో 83వ వార్డు, మళ్ళ వీధి, పెద్ద వీధిలలో 83వ వార్డు ఇన్‌చార్జి బొడ్డపు ప్రసాద్ అధ్యక్షతన టీడీపీ నాయకులు పోలిమేర ఆనంద్, భీసెట్టి హేమా, యాండ్ర రామకృష్ణ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్న కుమారి, నర్సీపట్నం జెడ్పీటీసీ సుకల రమణమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మళ్ళ వీధి, పెద్ద వీధి ప్రాంతాలలో ఇంటింటికీ వెళ్లి మహ శక్తి పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకులు కాయల ప్రసన్న, కొల్లి ఉమా, సత్యవతి, బత్తుల లక్ష్మీ, తులసి, టీడీపీ సీనియర్ నాయకులు పిల్ల రాజు, తలారి లక్ష్మి ప్రసాద్, దొడ్డి రాము, పైలా గోవీ, బెల్లాన శ్రీనివాసరావు, పోలాకి రమేష్, షేక్ రియాజ్, భాను చంద్ర అఖిల్, నరసింహమూర్తి పాల్గొన్నారు.

మోసగించిన వ్యక్తిపై కేసు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: యలమంచిలిలో తన భార్య వరలక్ష్మి పేరు మీద స్థలం కొనుగోలు చేయగా అడ్వాన్స్‌గా కాటూరి రవీంద్ర అనే వ్యక్తి ద్వారా కుమార్‌కు ఏడు లక్షల రూపాయలు ఇచ్చినట్లు మరలా అప్పటి నుంచి నిందితుడు రవీంద్ర స్పందించడం లేదని బాధితుడు ఇప్పిలి మురళి ఎంపీపీ పోలీసులను ఆశ్రయించారు. లాసన్స్‌బే కాలనీలో సాయిశ్రీ వంశీ నిలయంలో నివాసముంటున్న ఇప్పిలి మురళి తన భార్య పేరు మీద యలమంచిలిలో స్థలం కొనుగోలు చేశారు. అయితే అడ్వాన్స్‌గా కొంత నగదును కాటూరి రవీంద్ర ద్వారా కుమార్‌కు ఇచ్చారు ఆ స్థలంలో బండరాళ్లు, కంకరను తొలగించేందుకు అంగీకరించినట్లు అయితే అప్పటినుంచి నిందితుడు తమ ఫోన్‌లకు స్పందించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా వుండగా బాధితులను నిందితుడు బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును కోర్టుకు అప్పగించారు. దీంతో కోర్టు నిందితుడికి 420 ఐపీసీ కింద 5 వేలు, 506 ఐపీసీ కింద 7 వేలు జరిమానా విధించింది. అలాగే జైలు శిక్ష కూడా విధించారు.

కొమ్మంగి రహదారి పనులు ప్రారంభం శుభ పరిణామం

విశాలాంధ్ర - చింతపల్లి : - మండలంలోని కొమ్మంగి పంచాయితీ కేంద్రం ప్రధాన రహదారి పనులు ప్రారంభం కావడం శుభపరిణామని ఆ పంచాయతీ సర్పంచ్ పాంగిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు జర్తా రూతు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా పూర్తికాని

కొమ్మంగి ప్రధాన రహదారి నైజాపా ప్రభుత్వంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ల చొరవతో ఎట్టకేలకు పనులు ప్రారంభం కావడం శుభ పరిణామం అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు ఈ రహదారి నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలిపెట్టినప్పటికీ గత పదేళ్ల తర్వాత ఎట్టకేలకు నైజాపా ప్రభుత్వంలో రహదారి పనులు ప్రారంభించిందని, సుమారు ఐదు కిలోమీటర్ల మేర గత పదేళ్ల క్రితం రహదారి పనులు మంజూరైతే గుత్తేదారుడు పనులు మొదలు పెట్టి వట్టిమట్టి పది రోజులు కూడా చేయకుండానే వెనుదిరిగి వెళ్లిపోయారని, అప్పటినుంచి అధికారులు చుట్టూ, పత్రికలలో ప్రకటనలు రావడం వలన ఎట్టకేలకు రహదారి పనులకు మోక్షం కలిగిందని రాబోయే ఒకటి, రెండు నెలలలో రహదారి నిర్మాణాన్ని పూర్తికానుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపీ మాధవి, కలెక్టర్ సుమిత్ కుమార్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

పవన్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఏయూ వర్గాలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతీయ విద్యా వ్యవస్థపై సమగ్ర అవగాహన లేని సినీనటుడు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఆంధ్రవిశ్వవిద్యాలయ ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. నిరాధార, అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలుకుతున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థపై ఆరోపణలు చేసే ముందు అక్కడి విద్యార్థులు, పరిశోధకులు, ఉద్యోగుల అభిప్రాయం స్వీకరించకుండా, కొంతమందికి అనుకూలంగా ఉన్న వ్యక్తుల నుంచి సమాచారం సేకరించుకుని మాట్లాడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ 150 కోట్ల నిధులను పసుపు కుంకుమ పథకానికి ఎందుకు మళ్లించారో ఎందుకు ప్రశ్నించలేదన్నారు. ఏయూ సొంత నిధుల నుంచి రూ.5 కోట్లు వెచ్చించి భూన భేరి సభను నారా చంద్రబాబు నాయుడు నిర్వహించారని, ఆ నిధులు ఏయూకు ఎందుకు తిరిగి చెల్లించలేదు అని పవన్ ఏ రోజైనా అడిగారా అంటూ మండి పడ్డారు. విశ్వవిద్యాలయంలో ఉద్యోగ నియామకాలపై 1996 నుంచి 2006 వరకు తిరిగి 2014 నుంచి 2018 వరకు ఎందుకు బ్యాన్ విధించారు. దీని ఫలితంగా వందలాది ప్రొఫెసర్ ఉద్యోగాలు భర్తీ కాకుండా ఉండిపోవడం జరిగిన విషయం తెలుసా అంటూ ప్రశ్నించారు. ప్రధాన రహదారి అనుకుని ఉన్న రూ.300 కోట్ల విలువైన ఏయూ స్థలం ఇంతకాలం ఎవరి అక్రమణ గుప్పిట్లో ఉందో, అది స్వాధీనం చేసుకున్న సంగతి మీకు తెలిసా అని నిలదీశారు. 2019 నుంచి 2023 మధ్య కాలంలో విశ్వవిద్యాలయంలో 200 మందికిపైగా ఆచార్యులు పదవీ విరమణ చేసారని, అయినప్పటికీ ఏయూ జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకులు సాధిస్తూ ముందుకు సాగుతోందని, స్పోర్ట్స్ మెరుగుపరుచుకుంటూ వస్తోందని, దార్శనికత కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రపంచ స్థాయి విధానాలను అమలు చేయడం వలన ఇది సాధ్యపడిందని వివరించారు.

ఏయూపై చౌకబారు విమర్శలు తగదు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయంపై చౌకబారు విమర్శలు చేయడం పవన్ కళ్యాణ్‌కు తగదని ఏయూ జెఏసి అధ్యక్షులు జి.రవికుమార్ అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ గురించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వర్సిటీలోని పలు వర్గాలు మండిపడ్డాయి. ఈ మేరకు రవికుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్యపై అవగాహన లేకుండా యూనివర్సిటీ ప్రతిష్ఠకు భంగం వాటిల్లే విధంగా పవన్ కళ్యాణ్ మాట్లాడటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. యూనివర్సిటీ ఉద్యోగుల అధ్యాపకుల విద్యార్థుల పరిశోధకుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన పవన్ కళ్యాణ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. విశ్వవిద్యాలయాలకు అందించే ర్యాంకింగ్ అనేది విద్యార్థులు, ఆచార్యుల రేషియోపై ప్రధానంగా ఆధారపడి ఉంటుందని తెలుసుకోవాలన్నారు. అదే విధంగా ర్యాంకింగ్స్ పాల్గొనే విద్యాసంస్థల సంఖ్యపై కూడా ఇది ఆధారపడి ఉంటుందన్నారు. 2019లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌కి కేవలం 1000 విద్యాసంస్థలు పాల్గొనగా, 2023లో 2478 విద్యాసంస్థలు పాల్గొనడం జరిగిందన్నారు. ఏయూలో ప్రతీ సంవత్సరం ఆచార్యుల పదవీ విరమణలు పెరిగాయని, అదే విధంగా తొలి 100 స్థానాలలో నిలచే విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్ కేవలం 2.5 నుంచి 4 మార్కుల వ్యత్యాసం మాత్రమే ఉంటుందని, ర్యాంకింగ్ విధానంలో ఐఐటీలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, డీమ్డ్ విశ్వ విద్యాలయాలు కొంత మేర ప్రయోజనం (అడ్వాంటేజ్) పొందుతున్నాయన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ప్రాంగణ నియామకాలలో ఉద్యోగాలు సాధించే సంఖ్య 2018తో పోల్చిచూస్తే 25 శాతానికి పైగా పెరిగిందని, అదే విధంగా 2023 సంవత్సరం ఏయూలో విద్యార్థులు పొందిన అత్యధిక వార్షిక వేతనం 84.5 లక్షలు అన్నారు. 2018లో విద్యార్థులు సాధించిన అత్యధిక వార్షిక వేతనం కేవలం 22 లక్షలు మాత్రమేనని గుర్తు చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల కంటే మిన్నగా ఏయూలో ఏర్పాటు చేసిన టెక్ స్టార్టప్, ఇంక్యుబేషన్ సెంటర్ ఆ హబ్ పనిచేస్తోందన్నారు. ఇప్పటికే 124 కిపైగా స్టార్టప్ సంస్థలు ఇక్కడ పనిచేస్తున్నాయన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖలోని అన్ని హై స్కూల్స్ జూనియర్ కాలేజీలకు సంబంధించిన విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ మాట్లాడుతూ గెలుపు ఓటములు పోటీలో సహజమని, ఓడిపోయిన వారు అసహనంతో కృంగిపోకుండా ధైర్యం తెచ్చుకొని లక్ష్యం వైపు పట్టుదలతో కృషి చేయాలని తెలియజేశారు. తాను గెలుస్తూ ఇతరులను గెలిపించే వాడే నిజమైన విజేతగని తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి ప్రతినిధులు స్వరూప్, జీవన్ విక్టర్, డాక్టర్ బెట్సీ, ఎం.విలియమ్స్, కె.ఇశ్రాయేల్ తదితరులు పాల్గొన్నారు.

యూనిఫామ్ సివిల్ కోడ్ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలి

విశాలాంధ్ర - జీ కే వీధి: ఉద్యోగస్తులకు యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేయడం వెనుక అంతర్యం ఏమిటని, ఆ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బౌడు గంగరాజు అన్నారు. శుక్రవారం ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి స్థానిక తహశీల్దార్ లచ్చా పాత్రుడుని కలిసి లిఖితపూర్వకంగా సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోయే యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీసీ) అమలు చేయటం వలన ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. ఇంతవరకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా విధి నిర్వహణలో ప్రభుత్వాలు చెప్పిన విధంగానే విధులు నిర్వర్తిస్తున్నామన్నారు. యూనిఫామ్ సివిల్ కోడ్ విధానాన్ని అమలు చేయడం వలన వేషం, భాష, సాంప్రదాయ పద్ధతులకు సమాజానికి భిన్నంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గెమ్మెలి కామేశ్వరరావు, కుడుముల వెంకటరమణ, ఉగ్గంగి వెంకటగిరి, బౌడు శ్రీను ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనతా కాలనీలో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - మల్కాపురం: జనతా కాలనీలో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానిక పెట్రోల్ బంకులో విధులు నిర్వహించే వ్యక్తిగా తెలుస్తోంది. మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడిఉండొచ్చని పోలీసులకు సమాచారం అందింది. కుటుంబ సభ్యులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

విద్యార్థులతో శ్రమదానం పనులు

ఉపాధ్యాయుల తీరుపై తల్లిదండ్రులు ఆగ్రహం

విశాలాంధ్ర - జి.మాడుగుల: పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువులు విద్యార్థులచేత పనులు చేయిస్తున్నారు. ప్రశ్నించిన తల్లిదండ్రులకు దురుసు సమాధానం చెప్పారు. దీంతో తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జి.మాడుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో మట్టి పనులు చేయించారు. ఆగస్టు 15కు సంబంధించి మట్టి పనులు 4, 5 తరగతుల చిన్నారులతో చేయిస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా పనులను కూలీలతో చేయించాల్సి ఉన్న పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులరే దగ్గరుండి మట్టి పనులు చేయించారు. ఇది చూసిన తల్లిదండ్రులు వ్యాయామ ఉపాధ్యాయులరాలిని ప్రశ్నించారు. ఓ పక్క విద్యార్థులతో పనులు చేయిస్తూనే...పనులు చేయించలేదని బుకా యించారు. చిన్న పిల్లలతో పనులు చేయిస్తూనే 9వ తరగతి విద్యార్థులతో పనులు చేయించామని వ్యాయామ ఉపాధ్యాయురాలు దురుసుగా సమాధానం చెప్పారు. ఆమె సమాధానంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు విషయాన్ని ఐటీడీఏ పీఓ, ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లారు.

గంగవరం నిర్వాసితుల ఉద్యమానికి టీడీపీ రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ఆదానీ గంగవరం పోర్టు యాజమాన్యం వైఖరికి నిరసనగా కార్మికులు తలపెట్టిన నిరవధిక నిరసనలు 39వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ప్రసాదుల శ్రీనివాసరావు, టిడిపి 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాస్, తెలుగుదేశం బృందం శిబిరాన్ని సందర్శించి కార్మికులతో మాట్లాడారు. కార్మికుల ఉద్యమానికి తమ వంతు తోడ్పాటుగా లక్ష రూపాయలు విరాళాన్ని కార్మికులకు అందించారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 39 రోజులుగా నిరవధికంగా నిరసనలు నిర్వహిస్తూ యాజమాన్యంతో సంప్రదింపులు జరుపుతున్న పటికీ యాజమాన్యం నుండి సానుకూలత లభించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యం పట్ల మెతక వైఖరి అవలంబిస్తుండని కార్మికుల సమస్య పరిష్కారానికి పట్టుదలగా కృషి చేయడం లేదన్నారు. అనంతరం గాజువాక ఎస్‌వీటీ హోటల్లో గంగవరం పోర్ట్ ఎంప్లాయీస్ యూనియన్, అఖిలపక్ష పార్టీలు, కార్మిక సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసీపీ గాజువాక ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ స్టీల్ ప్లాంట్ ముత్యాల నాయుడు, సిఐటియు స్టీల్ ప్లాంట్ గౌరవాధ్యక్షులు అయోధ్య రామ్, స్టీల్ ప్లాంట్ ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణ, స్టీల్‌ప్లాంట్ ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ నాయకులు బైరెడ్డి గుర్నాధ్, సిపిఐ నాయకులు పల్లెటి పోలయ్య, ఐ ఎఫ్ టి యు సి కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కోవిరి అవతారం, సిఐటియు స్టీల్ జోన్ ప్రధాన కార్యదర్శి కోవిరి అప్పలరాజు, స్టీల్ ప్లాంట్ నిర్వాసిత యూనియన్ నాయకులు ఉమ్మడి అప్పారావు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి పార్టీ గాజువాక నియోజకవర్గం ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ గంగవరం పోర్టు వలన భారీ ఎత్తున ఈ ప్రాంతం ప్రజలంతా కాలుష్యానికి గురవుతున్నారని భయంకరమైన రోగాల బారిన పడుతున్నట్టు చెప్పారు. పోర్టు కోసం ఎన్ని ఇబ్బందులు భరిస్తున్న కోర్టు నిర్మాణానికి భూములు ఇచ్చిన సమయ్యా(న్ని) ఇచ్చిన కార్మికులకు వేతనాలు పెంచమంటే యాజమాన్యం ముందుకు రావడం లేదన్నారు. స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి తను సాయి శక్తుల కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నప్పటికీ యాజమాన్యం మొండిగా వ్యవహారం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ ప్రధాన కార్యదర్శి పల్ల తాతారావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో నాయకులు మాడ అప్పారావు గంటిపల్లి అమ్మోరు గంటిపల్లి లక్ష్మయ్య నొల్లి స్వామి కదిరి సత్యానందం తదితరులు పాల్గొన్నారు.